## ఘనంగా విశాల్ శోభ యాత్ర



**ప్రభాతవార్త,అబిడ్స్ ప్రతినిధి:** సిక్కుల మత గురువు గురునానక్‌దేవ్‌జీ 555జయంతోత్సవాలను పురస్కరించుకుని అఫ్జల్‌గంజ్ గురుద్వారా ఆద్వర్యంలో బుధవారం విశాల్ శోభ యాత్రను ఘనంగా నిర్వహించారు. శోభయాత్రలో నగరంలోని వివిధ ప్రాంతాలనుంచి సిక్కులు కుటుంబసమేతంగా విచ్చేసి అధిక సంఖ్యలోపాల్గొన్నారు. ప్రతియేటా మాదిరిగానే ఈ యేడు కూడా అఫ్జల్‌గంజ్ గురుద్వారా నుంచి గురునానక్‌జయంతి ఉత్సవ విశాల్ శోభ యాత్ర ప్రారంభమై అఫ్జల్‌గంజ్ బస్ టెర్మినల్,సిద్ధింబర్‌బజార్,ఉస్మాన్‌గంజ్,ఎంజె మార్కెట్‌ల మీదుగా నవరంగ్‌మహల్,పుత్లీబౌలిలమీదుగా పత్తర్‌కీమజీద్, రామమందిరంమీదుగా సెంట్రల్‌గురుద్వారా సాహెబ్‌ల మీదుగా అఫ్జల్‌గంజ్ లోని గురుద్వారాకు చేరుకుంది. ఎంజెమార్కెట్,అశోక్‌థియేటర్ తదితర ప్రాంతాలలో స్వాగత వేదికలు వేసి శోభయాత్రకు స్వాగతం పలికారు. రంగురంగుల పూవ్వులతో అలంకరించిన బడిన రథంపై సిక్కుల పవిత్ర గ్రంథంపై గురుగ్రంథసాహెబ్‌ను ఏర్పాటు చేసి పూజలను చేశారు.సంప్రదాయ వేషదారణతో ఖడ్గాలు ధరించి శోభయాత్ర ముందు వరుసలో కొనసాగింది.ఈ శోభయాత్రలో సిక్కులు ప్రదర్శించిన కత్తి,గట్కా విన్యాసాలు పలువురిని ఎంతో ఆకట్టుకున్నాయి. సిక్కుమహిళలు కూడా డోలు వ్యాపిస్తూ భక్తీగీతాలను ఆలపించి ముందు ర్యాలీ ముందు వరుసలో ఉన్నారు.ఈ సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పలు సమస్యాత్మకమైన ప్రాంతాలలో కూడా ప్రత్యేక పోలీసు బందో బస్తును ఏర్పాట్లు చేశారు.సుల్తాన్‌బజార్ శంకర్ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్లు అదనపు పోలీసు బలగాలతో బందో బస్తును నిర్వహించారు.సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ ఎసిపి సంపత్‌కుమార్ ఆద్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు ప్రధాన ప్రాంతాలలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.ఈ ర్యాలీలో సత్యవేందర్‌సింగ్ బగ్గా,జస్పాల్‌సింగ్,ఎస్.జోగేందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.కాగా సిద్ధింబర్‌బజార్,ఉస్మాన్‌గంజ్,ఎంజెమార్కెట్, అశోక్ టాకీస్‌ల వద్ద వేదికలు వేసి ర్యాలీకి స్వాగత ంపలికారు.ర్యాలీ జరుగుతున్న సమయంలో ట్రాఫిక్‌ను మళ్లీంచారు.


హైదరాబాద్ వార్త

# కల్తీ ఆహారం అమ్మితే కఠిన చర్యలు తప్పవు

**-హోటళ్లు,రెస్టారెంట్లు, స్ట్రీట్ వెండర్లకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి హెచ్చరిక**

**-నగరంలోని పలు హోటళ్లల్లో ఆకస్మిక తనిఖీ..ఆహార పదార్థాల పరిశీలన**

**-హోటళ్లపై నిరంతరం నిఘా పెట్టాలని ఫుడ్‌సేఫ్టీ అధికారులకు ఆదేశం**



లక్డీకపూల్‌లోని మెఘల్ రెస్టారెంట్‌లో తనిఖీలు చేస్తున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, అడిషనల్ కమిషనర్ పంకజ తదితరులు



**హైదరాబాద్, నవంబర్ 13,ప్రభాతవార్త:**
నగర ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కల్తీ ఆహార పదార్థాలు అమ్మితి హోటళ్లు,రెస్టారెంట్లపై కఠిన చర్యలు తప్పవని హెయర్ గద్వాల్ విజయలక్ష్మి హెచ్చరించారు. కల్తీ ఆహార పదార్థాల నియంత్రణకు పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం లక్డికాపూల్ లోని మొఘల్ రెస్టారెంట్, మాసబ్ ట్యాంక్ లోని డైన్ హిల్ హోటళ్లతోపాటు పలు ప్రాంతాల్లో మేయర్ అకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీల్లో వండిన ఆహార పదార్థాలను ఫ్రిజ్‌లో ఉంచి మళ్లీ వేడి చేసి వినియోగదారులకు అందిస్తున్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. తరచుగా తనిఖీలు కొనసాగించి, పరిశుభ్రత పాటించని హోటళ్లను మూసి వేసేందుకు వెనుకాడమని హెచ్చరించారు. ట్రేడ్ లైసెన్స్, ఫుడ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్న హోటళ్లపై కూడా చర్యలు తీసుకుంటామని అన్నారు. మాంసాహార పదార్థాల కొనుగోలు రసీదులను వెటర్నరీ అధికారులు పరిశీలించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అంతకుముందు ఇహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఫుడ్ సేఫ్టీ అధికారులతో నగరంలో ఆహార భద్రత మెరుగుపరచడానికి తీసుకోవాల్సిన చర్యలు, పాటించాల్సిన విధానాలపై సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... ఫుడ్ సేఫ్టీ, అనుబంధ శాఖల అధికారులు మరింత సమర్థవంతంగా, అంకిత భావంతో విధులు నిర్వహించాలన్నారు. హోటళ్లు, రెస్టారెంట్లు, స్ట్రీట్ వెండర్స్ విక్రయించే తినుబండారాలలో కల్తీ లేకుండా ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఏ.ఎంఅండ్ హెచ్.ఓ లు, ఫుడ్ సేఫ్టీ అధికారులు సమన్వయంతో తనిఖీలు చేపట్టాలని నగరంలోని అన్ని ప్రదేశాల్లో ఆహార పదార్థాల తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు.

**స్ట్రీట్ వెండర్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి..**

తనిఖీల సమయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని ఫుట్ పాత్‌లపై తినుబండారాల స్టాళ్లను ప్రత్యేకంగా తనిఖీలు చేయాలని మేయర్ ఫుడ్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు. ప్రతి షాప్ నుండి ఆహార నమూనాలు సేకరించి విశ్లేషణ చేసి నివేదిక అందించాలని సూచించారు. కల్తీ ఆహారాన్ని నివారించేందుకు ప్రత్యేక నిఘా కొనసాగాలని నాణ్యత లేని ఆహార పదార్థాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కల్తీ ఆహార నియంత్రణ కు వైద్య, వెటర్నరీ, ఫుడ్ సేఫ్టీ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఆహార పదార్థాల విక్రయదారులందరికీ ట్రేడ్ లైసెన్స్ ఉండాలని, ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్న వారందరు ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకునేలా సంబంధిత అధికారులు ప్రోత్సహించాలని సూచించారు.

ఆహార భద్రతలో పాటించాల్సిన ముఖ్య అంశాల పై దృష్టి సారించాలని, చట్టాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో వెనకాడవద్దన్నారు.

ప్రజలకు సురక్షితమైన ఆహార ఉత్పత్తులను, కల్తీ లేని ఆహార పదార్థాలు అందించడానికి అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ పంకజ, సి.ఎం.హెచ్.ఓ డా.పద్మజ, చీఫ్ వెటర్నరీ అధికారి డా. అబ్దుల్ వకీల్, ఫుడ్ సేఫ్టీ అధికారి మూర్తి రాజ్, ఫుడ్ సేఫ్టీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

**-గ్రేటర్ వ్యాప్తంగా 4,44,275 ఇండ్లలో పూర్తి**

**-బుధవారం 1,45,901 లక్షల ఇండ్లలో సర్వేచేసిన ఎన్యూమరేటర్లు**



ఇంటింటి సర్వేలో ఎన్యూమరేటర్‌కు వివరాలు వెల్లడిస్తున్న జియాగూడ కార్పొరేటర్ బోయిని దర్శన్

**హైదరాబాద్, నవంబర్ 13,ప్రభాతవార్త:**
గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నగర వ్యాప్తంగా ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ సర్వే కోసం నియమించిన ఇన్యుమరేటర్లు ప్రతిరోజూ ఒక్కో ఈబీ బ్లాక్‌లో సుమారు 8 నుండి 10 ఇళ్లను సందర్శిస్తున్నారు. ఈ సర్వే సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ మరియు కుల అంశాలు సర్వే నిర్వహిస్తున్నారు. అధికారులు సర్వేలో సంఖ్య కంటే నాణ్యతపై ఎక్కువగా దృష్టి సారించాలని సూచించారు. కొన్ని సర్కిల్స్‌లో ఇన్యుమరేటర్లు రోజుకు 10 నుండి 15 ఇళ్లను సర్వే చేస్తుండగా, మరికొన్ని సర్కిల్స్‌లో 8 నుండి 10 ఇళ్లను మాత్రమే సర్వే చేస్తున్నారు. ఈ పరిస్థితిలో, నాణ్యతను ప్రాధాన్యంగా పెట్టి సర్వేను కొనసాగించాలన్నారు. కుటుంబ సర్వే పూర్తి చేసిన ఫారాలను సూపర్వైజర్ అధికారులు పరిశీలించాలన్నారు. సర్వేలో తప్పులు లేకుండా, సమర్థవంతంగా నిర్వహణ కోసం ప్రభుత్వం ప్రత్యేక మానిటరింగ్ అధికారులను నియమించింది. ఈ నేపథ్యంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో బుధవారం 1,45,901 ఇళ్లను సర్వే చేయగా, ఇప్పటి వరకు మొత్తం 4,44,275 ఇళ్లను సర్వే చేశారు.

## నిజాంపేట్ రహదారిలో కుంగిన రోడ్డు




కృంగిన రోడ్డు

**హైదరాబాద్, నవంబర్ 13, ప్రభాతవార్త**
నిజాంపేట్ నుండి జెఎన్‌టియు మద్య కవిత జ్యూవెలర్స్ సమీపంలో బుధవారం ఉదయం రోడ్డు కృంగింది. వెంటనే స్పందించిన ట్రాఫిక్ పోలీసులు రోడ్డు చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేశారు. దీంతో స్థానిక వాహనదారులు ట్రాఫిక్ జామ్‌తో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ట్రాఫిక్ పోలీసులు కొలను రాఘవరెడ్డి గార్డెన్స్ నుంచి జెఎన్‌టియు చేరుకోవడానికి దారి మళ్లించారు.

# తార్నాక ఎర్రగుంట చెరువు ప్రాంతాన్ని సందర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

**-ఆందోళనకు గురైన స్థానికులు**

**-ఇళ్లు,నివాసస్థలాల జోలికి వెళ్లబోమని కమిషనర్ హామి**

**తార్నాక, నవంబర్ 13 ప్రభాతవార్త:** హైడ్రా కమీషనర్ ఎ.వి. రంగనాథ్ సికింద్రాబాద్ తార్నాక ఎర్రగుంట చెరువు ఆక్రమిత ప్రాంతాన్ని బుధవారం అధికారులతో కలిసి సందర్శించారు. స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్లు, చెరువుల పరిరక్షణ సమితి కన్వీనర్ కొమ్మగల్ల వెంకటేశ్వర్లు అన్యాక్రాతం అవుతున్న చెరువును పరిరక్షించాలని ఇటీవల కమీషనర్‌కు వినతిపత్రాలను వేరు వేరుగా అందజేశారు. ఈ సందర్భంగా చెరువు సందర్శనకు వచ్చిన కమీషనర్ చెరువు ఆక్రమణపై స్థానికులతో మాట్లాడారు. తమ ఇళ్ల ఇళ్లకూల్చేస్తారా అంటూ స్థానికులు కమీషనర్‌ను ప్రశ్నించగా ఇళ్లు, నివాసస్థలాల జోలికి వెళ్లబోమని హైడ్రా కమీషనర్ మరో సారి స్పష్టం చేశారు. కాగా చెరువును పరిరక్షించాలనీ కోరుతూ పలువురు అక్కడికి చేరుకొని చెరువును పునరుద్ధరించాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. చెరువు తూముపై అక్రమంగా నిర్మాణం చేసిన కమర్షియల్ నిర్మాణాన్ని తొలగించాలని జనం కోరారు. దీంతో పాటు చెరువులో కొందరు అక్రమంగా నిర్మిణాలు చేపట్టారని వాటిని కూడా తొలగించాలని చెప్పారు. అందుకు సానుకూలంగా స్పందించిన కమీషనర్ రంగనాథ్ చెరువుపై సమగ్ర విచారణ చేస్తామని సుమారు ఆరు ఎకరాల విస్తీర్ణంలోని ఎఫ్‌టీఎల్‌ను ముందు అభివృద్ధి చేస్తామని చెప్పారు. అన్యాక్రాంతమైన 26 ఎరకాల చెరువు భూములపై విచారణ జరుపుతామని చెప్పారు.చెరువు భూమిని కొనుగోలు చేసిన వారు తమ పత్రాలను హైడ్రా కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ సుధా, మారెడ్‌పల్లి తహసీల్దార్ భీమయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



తార్నాక ఎర్రకుంట చెరువు సమస్యలను స్థానికులు, అధికారులతో తెలుసుకుంటున్న హైడ్రా కమీషనర్ రంగనాథ్ ఇతర అధికారులు

## రోడ్డు ప్రమాదంలో డిప్లొమా విద్యార్థి మృతి

**హుడా కాంప్లెక్, నవంబర్ 13 ప్రభాతవార్త :**
రోడ్డు దాటుతున్న విద్యార్థిని ని మోటార్ సైకిల్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం చోటు చేసుకుంది. సీఐ సైదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లా బల్మూర్ మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన గుబ్బల లోకేష్ తన కుటుంబంతో కలిసి కర్మన్ ఘాట్ లోని న్యూ మారుతి నగర్ లో నివాసముంటున్నాడు. తన చిన్న కుమార్తె గుబ్బల త్రిష (20) నాదర్ గుల్ లోని ఎంవిఎస్ఆర్ కళాశాలలో డిప్లమా మూడవ సంవత్సరం చదువుతుంది. రోజు మాదిరిగానే బుధవారం ఉదయం కళాశాలకు బయలుదేరింది. ఈ క్రమంలో మం దమల్లమ్మ చౌరస్తా వద్ద రోడ్డు దాటుతుండగా రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ నడుపుతున్న ఒక వ్యక్తి అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా నడుపుతూ త్రిషను కొట్టాడు. దీంతో ఆమె కిందపడింది. అదే దారిలో వస్తున్న ఓ కారు అకస్మాత్తుగా ఆమెపై నుండి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. చుట్టుపక్కల వారు గమనించి ఫోన్ ద్వారా కుటుంబసభ్యులకు సమాచారం అందించారు మేరకు మృతురాలి తండ్రి లోకేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## న్యాయవాదిపై దాడి కేసులో ఇద్దరు మైనర్ల అరెస్ట్

**హైదరాబాద్, నవంబర్ 13,ప్రభాతవార్త:**
నగరంలోని ఐమాక్స్ వద్ద మంగళవారం న్యాయవాది కల్యాణ్‌పై దాడి చేసి మొబైల్ ఫోన్ ఎత్తుకెళ్లిన కేసును సెంట్రల్ జోన్ పోలీసులు ఛేదించారు. నిందితులిద్దరూ మైనర్లని పోలీసులు వెల్లడించారు. ఈ మేరకు అబిడ్స్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అబిడ్స్ ఏసీపీ చంద్రశేఖర్, సైఫాబాద్ ఏసీపీ సంజయ్ కేసు వివరాలు వెల్లడించారు."మంగళవారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో అబిడ్స్ పోలీస్ స్టేషన్ పరిధి గన్ ఫౌండ్రిలోని ప్రసాద్ అపార్ట్మెంట్ వద్ద వాచ్‌మెన్‌ను కత్తితో బెదిరించి ఇద్ద రు మైనర్లు మొబైల్ ఫోన్‌ను ఎత్తుకెళ్లారు. అక్కడి నుంచి ఐమాక్స్ వద్దకు వెళ్లారు. 5 గంటల సమయంలో అక్కడ వాకింగ్ చేస్తున్న న్యాయవాది కల్యాణ్ వద్ద ఉన్న స్మార్ట్ ఫోన్ ఎత్తుకెళ్లేందుకు యత్నించారు. కల్యాణ్ ప్రతిఘటించడంతో కత్తితో బెదిరించారు. ఈ క్రమంలో కల్యాణ్ గాయపడ్డారు. సెంట్రల్ జోన్ పరిధిలో రెండు ఇదే తరహా కేసులు నమోదు కావడంతో డీసీపీ యాదవ్ నేతృత్వంలో రెండు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా రాంనగర్ ఫిష్ మార్కె ట్ వద్ద ఓ మైనర్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. అతని వద్ద ఉన్న వాచ్‌మెన్ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఇచ్చిన వివరాల ఆధారంగా చాంద్రాయణగుట్ట బండ్లగూడ వద్ద మరో మైనర్ అదుపులోకి తీసుకు న్నాం. అతని వద్ద న్యాయవాది కల్యాణ్ స్మార్ట్ ఫోన్, దాడికి ఉపయోగించిన కత్తి, వారు వినియోగించిన హోండా యాక్టివా వాహనాన్ని స్వాధీనం చేసుకున్నాం. వారి ఆధార్ కార్డుల ప్రకారం మైనర్లుగా తేలిందని.. అయితే, వారి వయస్సును నిర్ధారిం చేందుకు ఉస్మానియా ఆస్పత్రిలో టెస్టుల కోసం పంపించాం. గతంలో వారిపై ఇదే తరహాలో ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొబైల్ స్నాచింగ్ కేసు నమోదు అయింది" అని పోలీసులు తెలిపారు.

## ఆధునిక తెలుగు నాటకరంగ పితామహుడు ఎ.ఆర్.కృష్ణ

**- ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి**



గుమ్మడి గోపాలకృష్ణను ఎఆర్.కృష్ణ, దుగ్గిరాల పురస్కారంతో సత్కరిస్తున్న రమణాచారి, బిక్కికృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, గౌరీపతిశాస్త్రి, వంశీరామరాజు తదితర అతిథులు

**నాంపల్లి, నవంబరు 13 ప్రభాతవార్త :**
పద్మభూషణ్ ఎ.ఆర్.కృష్ణ గొప్పరంగస్థల కళాకారుడు, ఆధునిక తెలుగు నాటకరంగ పితామహుడు అని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. అదే తరహాకు చెందిన నేటి మేటి రంగస్థల కళాకారుడు గుమ్మడి గోపాలకృష్ణకు ఎఆర్.కృష్ణ, దుగ్గిరాల సోమేశ్వరరావు పురస్కారం ప్రదానం చేయడం ఎంతో సబబుగా ఉందన్నారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళా మందిరంలో బుధవారం రాత్రి పద్మభూషణ్ ఎ.ఆర్.కృష్ణ మెమోరియల్ ట్రస్ట ఆధ్వర్యంలో బిక్కి కృష్ణ సభాధ్యక్షతన జరిగిన పద్మభూషణ్ ఎ.ఆర్.కృష్ణ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి విశిష్ట అతిథులు డా. ఆళ్ళ శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మడి గోపాలకృష్ణ, డా. డిఎస్ఎన్.మూర్తి, భగీరథ, కె.ఎల్.రాజశేఖర్, వంశీరామరాజు, తడకమళ్ల రామచంద్రరావు, ఆకుల సదానందం, డా. మహ్మద్‌రఫీ, దుగ్గిరాల గౌరీపతిశాస్త్రి తదితరులతో కలిసి ఎఆర్.కృష్ణ, దుగ్గిరాల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి జ్యోతిప్రకాసనంచేసి కళారత్న గుమ్మడి గోపాల కృష్ణను ఘనంగా సత్కరించి ఎ.ఆర్.కృష్ణ, దుగ్గిరాల సోమేశ్వర రావు పురస్కారం, జ్ఞాపిక ప్రదానంచేసి శుభాకాంక్షలు అందజేశారు. సభకుముందు మంజునాథ రచన దర్శకత్వంలో రూపొందిన సిరిమువ్వ కల్చరల్, హైదరాబాద్ వారి నిర్వహణలో థింక్ .... ? నాటిక ప్రదర్శన అద్భుతంగా జరిగి ఆహుతులను ఎంతగానో అలరించింది.

## ప్రభుత్వ స్థలంలో ఆక్రమణలు..

**-రాత్రికిరాత్రే వెలుస్తున్న నిర్మాణాలు..**

**-ఆక్రమణలు ఉపేక్షించం : తహసీల్దార్ సయ్యద్ మతీన్**



ప్రభుత్వ స్థలంలో వెలసిన అక్రమ నిర్మాణాలు

**దుండిగల్, నవంబర్ 13 ప్రభాతవార్త:**
గండిమైసమ్మదుండిగల్ మండలం, దొమ్మరపోచంపల్లి సర్వేనంబర్ 120లోని ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు చోటు చేసుకుంటున్నాయి. గత కొంతకాలంగా రాత్రిరాత్రే గదులను నిర్మిస్తూ ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తున్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన ఒక పట్టాను చూపుతూ తెలంగాణభవన్ ఎదురుగా, చంద్రశేఖర్‌రెడ్డినగర్ బస్తీ, రాజుబస్తీ తదితర ప్రాంతాల్లో రెండు,మూడు నిర్మాణాలను చేపడుతున్నారు. ప్రభుత్వ స్థలాలను పర్యవేక్షిస్తూ ఆక్రమణలకు గురికాకుండా కాపాడాల్సిన కిందిస్థాయి సిబ్బంది తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారు. సదరు నిర్మాణాలకు పట్టాలు ఉన్నాయంటూ ఎక్కడో జారీ చేసిన పట్టా జిరాక్స్ కాపీని చూపుతూ అధికారులను తప్పుదోవ పట్టించి అక్రమ నిర్మాణాలకు సహకరిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. ఆక్రమణలు అంటూ కూల్చివేసిన నిర్మాణాలకు వారంలో పట్టాలు పుట్టుకొస్తున్నాయి. అప్పటికప్పుడు పట్టాలు తెరపైకి రావడంలో కిందిస్థాయి సిబ్బంది ఒకరు కీలకపాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తుంది. అధికారులను తప్పుదోవ పట్టిస్తూ చర్యలు చేపట్టకుండా సహకరిస్తుండడంతో అక్రమార్కులు ఖాళీస్థలాలను ఖతం చేసే పనిలో నిమగ్నమైయ్యారు. ఇప్పటికైనా తహసీల్దార్ స్పందించి అక్రమంగా చేపట్టిన నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంతో పాటు ఆక్రమణలకు సహకరిస్తున్న సిబ్బందిపై శాఖపరమైన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

**ఆక్రమణలు ఉపేక్షించం : తహసీల్దార్ మతీన్**

ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు ఎట్టిపరిస్థుతుల్లో ఉపేక్షించేది లేదని తహసీల్దార్ సయ్యద్ మతీన్ స్పష్టం చేశారు. సర్వేనంబర్ 120లో అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. సదరు ప్రాంతాలను సందర్శించి ఆక్రమణలను తొలగిస్తామన్నారు. మాసిబ్బంది నిర్మాణాలకు సహకరిస్తున్నట్లు గుర్తిస్తే శాఖపరమైన చర్యలు చేపడుతామని హెచ్చరించారు.



## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు : ఏసిపి శ్రీనివాస్ రెడ్డి



ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్న ఏసిపి శ్రీనివాస్‌రెడ్డి

**దుండిగల్, నవంబర్ 13 ప్రభాతవార్త:** సైబరాబాద్ పోలీస్ కమీషనర్ ఆదేశాలమేరకు మేడ్చల్ ఏసిపి శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆటోలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ధృవపత్రాలు సరిగాలేని, నిబంధనలు ఉల్లంఘించిన ఆటోలను స్టేషన్ తరలించారు. ఈసందర్భంగా ఏసిపి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తమ వాహనాలకు సంబంధించి అన్ని ధృవపత్రాలను కలిగి ఉండాలన్నారు. నిబంధనల మేరకు ప్యాసింజర్లను ఎక్కించుకోవాలని, పరిమితి మించి ఎక్కిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఆటోకు భీమా ఎప్పటికప్పుడు రెన్యూవల్ చేసుకోవాలని, యూనిఫారం దరించాలని సూచించారు. ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడు ఆటోకు భీమా లేదని నిర్ధారణ అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించడంతో పాటు సమీప పోలీస్‌స్టేషన్‌లో మీదృవపత్రాలను సమర్పించి కోడ్ వేయించుకోవాలని పేర్కోన్నారు. కార్యక్రమంలో సిఐ సతీష్, డిఐ సతీష్, ఎస్సైలు శంకర్, రంజిత్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు

## మంచినీటి సమస్యను పరిష్కరించాలి : శ్రీనివాస్



వినతిపత్రం అందజేస్తున్న శ్రీనివాస్

**నిజాంపేట్, నవంబర్ 13, ప్రభాతవార్త**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వాటర్ బోర్డు డిప్యూటీ జనరల్ మేనేజర్ చంద్రమోహన్‌ను బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంచినీళ్లకు సంబంధించిన అనేక సమస్యలను వివరించి వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యలపై అనేక సార్లు పిర్యాదు చేసిన సిపిఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అనేక అవకతవకలు జరుగుతున్నాయని అన్నారు. పేద ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో నీళ్ల వినియోగం ఎక్కువ ఉంటుంది. అదే ధనికులు వుండే ప్రాంతాలలో నీళ్ల వినియోగం తక్కువగా ఉంటుందని అన్నారు. కానీ ఇక్కడ వాటర్ బోర్డు వారు ధనవంతులకు ఎక్కువ పేద ప్రజలకు తక్కువ నీళ్ల సప్లై చేస్తున్నారని ఎద్దేవా చేశారు. నిజాంపేట్ 33వ డివిజన్ మదర్ థెరిసా విగ్రహం నుండి దాదాపు విజయ్ టింబర్ విల్లా వరకు ప్రతిసారి ఐదుగంటలు నీళ్ల సప్లై వస్తుందని అంటే దేనికి సంకేతం అని ప్రశ్నించారు. పేద ప్రజలు నివసించే ఇంద్రన్న కాలనీ, ఎన్టీఆర్ నగర్, సాయినగర్, రాజీవ్‌గాంధీ నగర్, ఇందిరమ్మ ఇల్లులు, రాజీవ్ గృహకల్ప, నిజాంపేట్ విలేజ్, జర్నలిస్ట్ కాలనీ లాంటి ప్రాంతాలలో తప్పనిసరిగా మంచినీళ్ల సప్లై చేయాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, రవీందర్‌రావు, ఆశీ యాదయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## టెక్ మహీంద్రా కళాశాలలో ర్యాగింగ్ కలకలం..? విద్యార్థిపై కేసు నమోదు.

**దుండిగల్, నవంబర్ 13 ప్రభాతవార్త:** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహాదూర్‌పల్లిలోని టెక్ మహీంద్రా కళాశాలలో ఓ విద్యార్థి సహ విద్యార్థినిపై చేయి చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెలితే నగరానికి చెందిన పాల్వంచ దినేష్ అనే యువకుడు టెక్ మహీంద్రా కళాశాలలో బిబిఎ మొదటి సంవత్సరం విద్యనభ్యసిస్తున్నాడు. బుదవారం తరగతి గదిలో తన సహ విద్యార్థిని మర్యాద ఇవ్వడం లేదు అనే కారణంతో ఆమెపై చేయి చేసుకున్నాడు. ఈఘటనతో తరగతి గదిలోని విద్యార్థులు ఉలిక్కిపడ్డారు. ఈవిషయమై బాధితురాలు దుండిగల్ పోలీసులను ఆశ్రయించి తనపై చేయిచేసుకున్న యువకుడిపై ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## నార్సింగి మార్కెట్ కమిటీ పాలకవర్గంను అభినందించిన జ్ఞానేశ్వర్



నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కట్ట వేణుగౌడ్, డైరెక్టర్లకు అభినందనలు తెలుపుతున్న రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్.

**నార్సింగి, నవంబర్ 13 ప్రభాతవార్త :** నార్సింగి మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ సభ్యులందరిని బుధవారం రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అభినందించారు. మర్యాదపూర్వకంగా నూతన కమిటీ చైర్మన్ కట్ట వేణు గౌడ్, డైరెక్టర్లు శేఖర్‌బాబు యాదవ్, అరికె మల్లేష్, తలారి ప్రేమ్ కుమార్, సాధిక్ తదితరులు జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను ఆయన ఇంటికి వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా నూతన ఆయన నూతన కమిటీ ప్రతినిధులందరికి పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలు, మహిళలు, యువత ఎదుగుదలకు పెద్దపీఠ వేస్తుందని వివరించారు. సీఎం రేవంత్‌రెడ్డి భావి తరాల బాగు కోసం కఠినమైన నిర్ణయాలు తీసుకొంటున్నారని తెలిపారు. హైదరాబాద్‌ను విశ్వ నగరంగా మార్చడం కోసం, మూసీని ప్రక్షాళన చేసేందుకు ఎవరు ఎన్ని రకాలుగా అడ్డంకులు సృష్టిస్తున్నా వెరువకుండా ముందడుగు వేస్తున్నారన్నారు. నార్సింగి మార్కెట్‌ను ఆధునీకరించి, పశువుల సంతతో పాటు రైతుబజార్‌ను, మాంసపు విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసి ఆదాయాన్ని పెంచేందుకు నూతన పాలకవర్గం కృషి చేయాలని జ్ఞానేశ్వర్ సూచించారు.



కార్తీక మాసాన్ని పురస్కరించుకుని కబుతర్‌ఖానా బాలభక్త వీర్ దేవాలయం ఆద్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో టిపిసిసి లింగ్విస్టిక్ మైనార్టీసెల్ యూత్ చైర్మన్ మురళీమోహన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యం సాధిస్తేనే డిగ్రీపట్టాకు విలువ : హెచ్‌సియు ఉపాధ్యక్షుడు జగదీశ్వర్‌రావు

### నిజాంకళాశాల మూడవ స్నాతకోత్సవంలో డిగ్రీ పట్టాలు, గోల్డ్‌మెడల్స్ ప్రదానం



గోల్డ్‌మెడల్స్, డిగ్రీపట్టాలను అందజేస్తున్న విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు ఎం.కుమార్, బి.జగదీశ్వర్‌రావు తదితర అతిథులు

**రవీంద్రభారతి, నవంబరు 13 ప్రభాతవార్త :** విద్యార్థులు చదువులో రాణిస్తూ విద్యలో నైపుణ్యతను సాధిస్తేనే పొందిన డిగ్రీ పట్టాకు విలువ, అద్భుత అవకాశాలు అందిపుచ్చుకోగలరని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు ఆచార్య బి.జగదీశ్వర్‌రావు అన్నారు. రవీంద్రభారతి ప్రధాన మందిరంలో బుధవారం ఉదయం జరిగిన నిజాం కళాశాల మూడవ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బి.జె.రావు ఆకాశమే హద్దుగా విద్యార్థులు ఎదగాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్నోరకాల సదవకాశాలను దక్కించుకోవాలని సూచించారు. విద్యార్థులు ముఖ్యంగా విద్యనందించిన సంస్థలను, తల్లిదండ్రులను, తమ ప్రాంతాన్ని, విద్యాబోధన చేసిన గురువులను మరచిపోవద్దని హితవుపలికారు. సమాజ నిర్మాణంపట్ల తమ బాధ్యతను గుర్తెరిగి నడచుకోవాలన్నారు. మరో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆచార్య ఎం.కుమార్ విద్యార్థులు ఆలోచనాపరులు, నూతన ఆవిష్కర్తలు, దేశసంపద, భావిభారత నాయకులని పేర్కొన్నారు. వారు దేశ సర్వతోముఖాభివృద్ధి, సామాజికమార్పుకు తమవంతు కృషిచేయాలన్నారు. నూతన ఆవిష్కరణలకు, సామాజిక బాధ్యతను నెరవేర్చడంలో, ప్రపంచస్థాయి విద్యను అందించడానికి ఓయు విశేషకృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థినుల సంఖ్యకు అనుగుణంగా వచ్చే విద్యాసంవత్సరం నుండి హాస్టల్ వసతితోపాటు అన్నిసౌకర్యాలు కల్పిస్తామని కుమార్ చెప్పారు. నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.భీమా మాట్లాడుతూ కాలానుగుణంగా వివిధ కోర్సులను తమ కళాశాలలో ప్రవేశపెడుతూ నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తున్నట్లు చెప్పారు. వివిధ యూజీ కోర్సులో మెరిట్ మార్కులు, డిగ్రీపట్టాలు సాధించిన విదార్థుల్లో తమ కళాశాల నుండి అమ్మాయిలు అధికసంఖ్యలో ఉండడం గర్వంగా ఉందని హర్షానందం వ్యక్తపరిచారు. చివరిగా ముఖ్యఅతిథుల చేతులమీదుగా గోల్డ్‌మెడల్స్, డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థులకు డిగ్రీ పట్టాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.రాములు, డా. చాంద్‌పాషా, జి.ఉపేందర్‌రెడ్డి, డా. పి.మనోహర్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అడిక్‌మెట్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి -ఎమ్మెల్యే ముఠాగోపాల్



పనులను ప్రారంభించిన దృశ్యం

**చిక్కడపల్లి, నవంబరు 13 ప్రభాతవార్త:** అడిక్‌మెట్ డివిజన్ సమగ్రాభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. బుధవారం అడిక్‌మెట్ డివిజన్‌లోని బాలాజీనగర్‌లో డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను ప్రారంభించి ప్రసంగించారు. కార్యక్రమంలో వాటర్‌బోర్డు ఏఈ శివప్రసాద్, బిఆర్‌ఎస్ యువనేత ముఠాజైసింహా, స్థానిక డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి సురేందర్, నేతలు శ్యామ్‌సుందర్ చిట్టి, నేతా శ్రీను, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, సుధాకర్‌గుప్త, రవియాదవ్, కొండపల్లి మాధవ్, ముషీరాబాద్ డివిజన్ బిఆర్‌ఎస్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, బల్ల ప్రశాంత్, బస్తీ వాసులు మహేష్‌రెడ్డి, మాణిక్ ప్రభు, నర్సింగరావు, రమేశ్, భాసనకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓ.యూలో సిఎం దిష్టిబొమ్మ దగ్ధం



**తార్నాక, నవంబర్ 13 ప్రభాతవార్త:** ఓ.యూ ఆర్ట్స్ కాలేజ్ వద్ద బుధవారం బీఆర్‌ఎస్వీ ఆద్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిషిబొమ్మను దగ్ధం చేశారు. వికారాబాద్ జిల్లాలో లగచర్లలో రైతులు భూమిని అక్రమంగా సేకరించేందుకు ప్రయత్నిస్తున్న అధికారులను అడ్డుకున్నందుకు రైతులతో సహా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపిస్తూ నిరసన చేపట్టినట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తన అల్లుడి కోసమే ఫార్మా గిల్లుడు చేస్తున్నారని మండిపడ్డారు. ఫార్మా సిటీ కోసం కేసీఆర్ సర్కార్ సేకరించిన 12 వేల ఎకరాలు సిద్ధంగా ఉన్న వాటిని కాదని తన అల్లుడి కోసం ఫార్మాక్లస్టర్ల పేరుతో రైతుల భూములు గుంజుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్ గౌడ్, రవి, నాగారం ప్రశాంత్, నరేష్, శ్రీనునాయక్, నాగేందర్ రావు, అవినాష్, శ్రీకాంత్, పవన్, సాయితో పాటు పలువురు బీఆర్‌ఎస్వీ విద్యార్థి నేతలు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యలను పరిష్కరిస్తాం : కార్పొరేటర్



బస్తీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ కొంతం దీపిక

**కంటోన్మెంట్, నవంబర్ 13 ప్రభాతవార్త:** మోండా మార్కెట్ డివిజన్‌లో తాగునీటి సమస్యలను పరిష్కరిస్తున్నామని డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. తాగునీటి సమస్యలపై ఫిర్యాదులు అందడంతో కార్పొరేటర్ వడ్డెర బస్తీలో అధికారులతో పాటు పర్యటించారు. కొన్నిచోట్ల వాల్వ్ లను మార్పించారు. కాగా వడ్డెరబస్తీలో తాగునీటి సరఫరా ను మెరుగుపర్చినట్లు కార్పొరేటర్ వివరించారు. మరికొన్ని రోజుల్లో తాగునీటి సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిం చడానికి కృషి చేస్తానని వివరించారు.

## ఘనంగా ఏక్తా పర్వ్ ముగింపు వేడుకలు



జ్యోతి వెలిగించి వేడుకలను ప్రారంభిస్తున్న దృశ్యం

**కంటోన్మెంట్, నవంబర్ 13 ప్రభాతవార్త:** తిరుమలగిరి కేంద్రీయ విద్యాలయంలో జరిగిన మూడు రోజుల జాతీయ రాష్ట్రీయ ఏక్తా పర్వ్ ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ అనే థీమ్‌తో నిర్వహించిన ఈ ఈవెంట్‌లో 25 కేంద్రీయ విద్యాలయ సంగతన్ ప్రాంతాల నుండి పాఠశాలలు ఒకచోరట చేర్చారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా బ్రిగేడియర్ ప్రశాంత్ హల్గేరి, హెచ్‌క్యూ టీఏటీఏ సికింద్రాబాద్, డైరెక్టర్ ఎడ్యుకేషన్, గౌరవ అతిథి టీ.ప్రభుదాస్, కేవీకే ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్ అసిస్టెంట్ కమిషనర్లు పాల్గొన్నారు. వీరికి తిరుమలగిరి కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ ఘన స్వాగతం పలికారు. ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ఎన్నో కఠిన పరీక్షలతో కూడికున్నది ఆర్పీఎఫ్ ఉద్యోగం : ఎమ్మెల్యే శ్రీగణేష్




ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**కంటోన్మెంట్, నవంబర్ 13 ప్రభాతవార్త:** దేశ సరిహద్దులో సైనికులు దేశాన్ని కాపాడడానికి ఎలా సేవలు అందస్తున్నారో దేశంలోపల నిత్యం రైల్వేలకు, ప్రయాణికులకు రక్షణ కల్పిస్తున్న ఆర్పీఎఫ్ సిబ్బంది సేవలు అందిస్తున్నారని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కంటోన్మెంట్ శ్రీగణేష్‌కు ఆశీర్వాద కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తానుకూడా ఓ అర్పీఎఫ్ సిబ్బంది కుటుంబానికే చెందిన వ్యక్తిగా చెప్పారు. తన తండ్రి ఆర్పీఎఫ్ ఉద్యోగి అని చెప్పుకోడానికి గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫిషరీష్ డైరెక్టర్ దేవేందర్, ఆర్పీఎఫ్ రిటైర్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


## బాలికలు ఆరోగ్యం పట్ల శ్రద్ద వహించాలి



కార్యక్రమంలో పాల్గొన్న సూరజ్‌భాన్ మెటర్నటి ఆసుపత్రి మెడికల్ అధికారి డాక్టర్.హనీష్

**యాకుత్‌పుర, నవంబరు 13 ప్రభాతవార్త :** విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యం పట్ల ఎంతో శ్రద్ద వహించాలని సూరజ్‌భాన్ మెటర్నటి ఆసుపత్రి మెడికల్ అధికారి డాక్టర్. హనీష్ అన్నారు. శాలిబండ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా వ్యాధి వస్తే మెడికల్ షాపులలో మందులు కొని వేసుకోకూడదని, సమీపంలో ఉన్న వైద్యులను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరినారాయణ, ఉపాధ్యాయులు డాక్టర్ ఎస్.విజయ్ కుమార్, భాస్కర్, శ్రీ దేవి, మంజుల, ప్రమీల, నవనీత, శివ ప్రసాద్, కార్యాలయం సిబ్బంది అనిల్ కుమార్, సుదేష్ణతో పాటు పలువురు పాల్గొన్నారు.

## శివాలయంలో భక్తులు పూజలు నిర్వహించటానికి దారి ఇవ్వాలి



హార్టికల్చర్ వైస్ ఛాన్సిలర్ దండి రాజారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**మైలార్‌దేవ్‌పల్లి, నవంబరు 13 ప్రభాతవార్త :** శివరాంపల్లి ఉద్యావన కళాశాల ఆవరణలో ఉన్న పురాతన శివాలయంలో వీకర్ సెక్షన్ కాలనీ వాసులతో పాటు ప్రజలు పూజలు చేసుకోవటానికి దారి ఇవ్వాలని కోరుతూ బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ బిజెపి ఎమ్మెల్యే, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సంఘం సభ్యులు, ప్రజలతో కలిసి హార్టికల్చర్ వైస్ ఛాన్సిలర్ దండి రాజారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పహరీ గోడ వల్ల మహిళలు పూజలు చేయటానికి వస్తున్న సమయంలో దూరం అవుతున్నదని శివాలయంలో భక్తులు పూజలు నిర్వహించుకునే విధంగా దారి ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు వై.శ్రీధర్, బాబూరావు, రజనీకాంత్, శ్రీనివాస్ గౌడ్, రాజుతో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అంధులలో అక్షర జ్యోతిని వెలిగించిన సంఘసంస్కర్త వాలంటీన్ హాయ్ : ఎమ్మెల్యే



వాలంటీన్ హాయ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

**జీడిమెట్ల, నవంబర్ 13, ప్రభాతవార్త**

అంధులలో అక్షర జ్యోతిని వెలిగించిన గొప్ప సంఘసంస్కర్త వాలంటీన్ హాయ్ అని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. బుధవారం 130 సుభాష్ నగర్ డివిజన్ లూయిస్ బ్రెయిలీ భవనం నందు వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్డ్ ఆధ్వర్యంలో వాలెంటిన్ హాయ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై వాలెంటిన్ హాయ్ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అంధుల పట్ల జరుగుతున్న వివక్షతకు చలించి వారి కోసం 1784లో ప్రపంచంలోనే మొట్టమొదటి అంధ పాఠశాలను ఏర్పాటు చేసిన గొప్ప సంఘ సంస్కర్త వాలెంటిన్ హాయ్ అని అన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకువస్తూ సమస్యల పరిష్కారానికి వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్డ్ సంఘ సభ్యులు చేసునతన్న కృషి అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో కూడా వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్డ్ సం ఘం సభ్యులకు తన మద్దతు ఎప్పుడు ఉంటుందన్నారు. అనంతరం పలువురు అంధులు, వికలాంగులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం సంఘం సభ్యులు మాట్లాడుతూ దివ్యాంగుల బస్‌పాస్ కోసం అసెంబ్లీలో మొట్టమొదటిసారి మాట్లాడిన నాయకులు ఎమ్మెల్యే వివేకానంద్ అని అన్నారు. అదేవిధంగా సూరారం కాలనీకి బస్సు సర్వీసులను పునఃప్రారంభించాలని కరగా వెంటనే స్పందించి బస్సు సర్వీసులను పునః ప్రారంభించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడినడ, మేడ్చల్‌జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మన్ మున్నె రాజు, సోమేష్ యాదవ్, పోలె శ్రీకాంత్, వెంకటస్వామి, లక్ష్మీనారాయణ, ప్రభాకర్, ఇస్మాయిల్, జావిద్, మధు, సంఘం సభ్యులు అంజయ్య, నరేందర్‌రెడ్డి, యాదయ్య యాదవ్, దేవి, శేఖర్, ఆంజనేయులు, సత్యం, వెంకట్రామయ్యలు పాల్గొన్నారు.

## "కార్తీక దీపోత్సవం"కు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం



మణికొండ మున్సిపల్ ఎంజిపార్కులో నిర్వహించే "కార్తీక దీపోత్సవం"కు రావాలని ఎమ్మెల్యేను కోరుతున్న వాసవీ సంఘం ప్రతినిధులు.

**నార్సింగి, నవంబర్ 13 ప్రభాతవార్త :**

మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ మహాత్మా గాంధీ పార్కులో ఈ నెల 16.వ,తేదీన వాసవీ సంఘం ఆధ్వర్యంలో "కార్తీక దీపోత్సవం"ను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలలో పాల్గొనాలని కోరుతూ బుధవారం వాసవీ క్లబ్ ప్రతినిధులు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను ఆయన నివాసగృహానికి వెళ్లి ఆహ్వాన పత్రిక అందజేశారు. వేలాది మంది ప్రజలు పాల్గొనే ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించాలని ఎమ్మెల్యేను కోరారు. మున్సిపాలిటీలోని ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ పార్కుకు వచ్చి కార్తీక దీపాలు వెలిగించడం జరుగుతుందని వివరించారు. కార్తీక మాసంలో వెలిగించే జ్యోతి(దీపం)కు ప్రత్యేక స్థానం ఉందని, ఈ దీపాలు వెలిగించడం వలన మన జీవంతంలో అంధకారం తొలగిపోయి ఆనంద క్షణాలు వస్తాయని భక్తుల విశ్వాసం. భక్తుల విశ్వాసంను ద్విగుణీకృతం చేసేందుకు వాసవీ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్తీక దీపోత్సవంకు ఘనమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ నెల 17.వ,తేదీన మణికొండ మర్రిచెట్టు శివాలయంలో నిర్వ హించే అయ్యప్ప స్వామి మహాపడి పూజకు హాజరు కావాలని స్వాములు ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఈ రెండు కార్యక్రమాలలో తప్పకుండా పాల్గొని దేవుడి ఆశీర్వాదాలు పొందుతానని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు.

## ఉద్యోగుల సమస్యలను పరిష్కారిస్తా : ఉపకులపతి

### -ఉపకులపతి డాక్టర్ రాజి రెడ్డికి సత్కారం



**అత్తాపూర్ నవంబరు13,ప్రభాతవార్త :**

కొండా లక్ష్మణ్ తెలంగాణా ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ రాజి రెడ్డిని నాన్ టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ మరియు టైం స్కేల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ హార్టికల్చరల్ కాలేజీ, రాజేంద్రనగర్ ఆడిటోరియం లో శాలువా, మెమెంటో తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రం లో ఉన్న రీసెర్చ్ స్టేషన్లు నుండి కాలేజీల నుండి 200 మంది ఉద్యోగులు వచ్చి సన్మానం చేశారు. తదనంతరం ఉద్యోగుల సమస్యలతో మెమొరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా ఉపకులపతి సమస్యలను సానుకూలంగా విని పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాన్ టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియషన్ ప్రెసిడెంటు శ్రీ పోతురాజు యాదయ్య, జనరల్ సెక్రెటరీ శ్రీ తి.చెంచురామయ్య, వైస్ ప్రెసిడెంట్ శ్రీ.గి. కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ.లీ. రజినీకాంత్, రత్నం, దీపా రాణి, వంశీ కృష్ణ, తులసిరాణి యుగంధర్, వెంకటేష్, విజయ్, కురుమూర్తి, వెంకట స్వామి, బెంజిమెన్, మహబూబ్, రంజిత్, రత్నకాంత్ టైం స్కేల్ ఎంప్లాయీస్ అసోసియషన్ ప్రెసిడెంట్ శ్రీ అమీర్, వెంకన్న, రామా రావు, శ్రీను, రమణ, జగద, శ్రీకాంత్, ఉదయ్ మొదలగు వారు పాల్గొని విజయవంతం చేశారు.

## స్థానిక సంస్థలలో మేరు కులస్థులకు రిజర్వేషన్లు కల్పించాలి




బిసి డెడికేషన్ కమిషన్ చైర్మన్ బి.వెంకటేశ్వరరావుకు వినతి పత్రం అందజేస్తున్న రాష్ట్ర మేరు సంఘం ప్రతినిధులు

**చార్మినార్,నవంబరు 13 ప్రభాతవార్త :** చేతి వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న మేరు కులస్తులకు వెనుక బడిన తరగతుల స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ రాష్ట్ర మేరు సంఘం ప్రతినిధులు మంగళ వారం బిసి డెడికేషన్ కమిషన్ చైర్మన్,రిటైర్డ్ ఐఎఎస్ అధికారి బుసాని వెంకటేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పది లక్షల మంది మేరు కులస్తులు పేదరికంతో పాటు అన్ని రంగాలలోను వెనుకబడి ఉన్నారని, ఈ కార్యక్రమంలో రాష్ట్ర మేరు సంఘం నాయకులు కీర్తి రాజ్ గోపాల్,దీకొండ నరసింగరావు,ఎస్‌బి సంగేవార్,క్రిష్టారెడ్డి పేట వెంకటేష్,మాడి శెట్టి లక్ష్మీ నారాయణతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మూడు రోజులు కుస్తీ పోటీలు

### -ఏర్పాట్లను పర్యవేక్షించిన బిజెపి నేతలు



**అత్తాపూర్ నవంబరు13,ప్రభాతవార్త :**


రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ రాంబాగ్ రామాలయ ప్రాంగణం గ్రౌండ్ లో ఈనెల 15,16.17వ తేదిన సర్దార్ వల్లభాయ్ పటేల్ కేసరి 6వ కుస్తీ పోటీలు నిర్వహించనున్నారు. బుధవారం కుస్తీ పోటీల ఏర్పాట్లను జేసీబీతో గ్రౌండ్‌ను చదును చేయించి ఏర్పాట్లను నారగూడెం మల్లారెడ్డి , రాజు పహిల్వాన్ , పి. మల్లేష్ యాదవ్, సాబాద విజయ్ కుమార్, పి. సుధాకర్ రెడ్డి, విజయ్ రావుత్, గురు, అనిల్‌లు పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ....ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి , కె. లక్ష్మణ్ , చేవెళ్ల పార్లమెంట్ సభ్యులుకొండా విశ్వేశ్వర్ రెడ్డి, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు గోషామహల్ ఎమ్మెల్యే రాజసింగ్‌లను ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. నారగుడెం మల్లారెడ్డి ,గొరిగే రాజు పైల్వాన్ ఆధ్వర్యంలో నిర్వహించే కుస్తీ పోటీలు ప్రతిఏటా మూడురోజులు నిర్వహిస్తామని ఈ కుస్తీ పోటీల్లో పాల్గొనడానికి తిలకించడానికి జంట నగరాల నుంచి అనేక మంది ప్రముఖులు పాల్గొంటా రని గెలుపొందిన క్రీడాకారులకు సర్టిఫికేట్ తో పాటు నగదు బహుమానం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చే వీక్షకులకు అన్నిరకాల సదుపాయాలు కల్పిస్తున్నామని అందుకు తగిన ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## నేత్రపర్వంగా సాగిన ఆకాశదీపోత్సవ వేడుకలు

**చిక్కడపల్లి, నవంబరు 13 ప్రభాతవార్త:** వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో వేంచేసి ఉన్న శ్రీ భువనేశ్వరి దేవి అమ్మవారి ఆలయం ప్రాంగణంలో ఆలయం ఈవో మాచర్ల దేవనాథం నిర్వహణలో కార్తీక మాసోత్సవాన్ని పురస్కరించుకుని ఆకాశ దీపోత్సవ వేడుక నేత్రపర్వంగా సాగింది. ఉదయం అమ్మవారి సన్నిధిలో ఏకవార రుద్రాభిషేకాలు, మహాన్యాస రుద్రాభిషేకాలు, ఆకాశదీపపూజ, కార్తీక పురాణ ప్రవచనాలు, భక్తులతో దీపారాధన, ప్రదోషపూజ, బిల్వార్చన, నివేదన, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయం అర్చకులు బుగ్గాలక్ష్మీపతిశర్మ, కందాళ వెంకటాద్రి పాల్గొన్నారు.

## సేవానంది, సేవాభూషణ్, జాతీయ స్థాయి పురస్కారాలు-2024 ప్రదానం

**చిక్కడపల్లి, నవంబరు 13 ప్రభాతవార్త:** సేవానంది, సేవాభూషణ్, జాతీయ స్థాయి పురస్కారాలు-2024 ప్రదానం చేయబోతున్నట్లు ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమి స్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఇఎస్ఎస్.నారాయణ మాష్టారు వివరించారు. ఇతర వివరాలకు 9652347207 ద్వారా ఇతర వివరాలు పొందవచ్చన్నారు. 20లోగా పూర్తి చేసిన దరఖాస్తులను అందించాలని కోరారు. తమ సంస్థ పద్దెనిమిదవ వార్షికోత్సవ ఉత్సవాల సందర్భంగా తెలుగు రాష్ట్రాలలోని వివిధ జిల్లాల్లో మారుమూల పల్లెల్లో, పట్టణాలలో విద్యావంతులు, ఉపాధ్యాయుల, సమాజసేవకుల, వృద్ధుల మానసిక వికలాంగులు, కరోనా సేవలు, వైద్యులు, కళాకారులు, కవులు, రచయితలు, క్రీడాకారులు, కార్మికులు, కర్షకుల సేవలను ప్రతిభను గురించి ఈ పురసానకరాలను అందించాలని నిర్ణయించినట్లు వివరించారు. కాగా ఎంపిక అయిన వారికి నవంబరు 24న నగరంలో జరిగే కార్యక్రమంలో పురస్కారాలను అందిస్తామని వివరించారు.



వట్టినాగులపల్లి గ్రామానికి చెందిన చాకలి పాండు కూతురి వివాహానికి "పుస్తెమెట్టెలు" అందజేస్తున్న మాజీ సర్పంచ్ గొల్ల స్వరూప నాగేష్ యాదవ్

## వధువు ఆత్మహత్య

**అత్తాపూర్ నవంబరు13,ప్రభాతవార్త :** ఇంట్లో ఓ నవవధువు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం...అత్తాపూర్ రాంబాగ్ ప్రాంతంలో ప్రవీణ్,సిద్దేశ్వరి (20) దంపతులు కుటుంబంతో కలిసి ఉంటున్నారు. వీరికి 7 నెలల క్రితమే వివాహం జరిగింది. ప్రవీణ్ ఓ జ్యువెలరీ షాపులో పనిచేస్తున్నాడు. మంగళవారం భర్త, మరిది, ఉద్యోగాలకు వెళ్లారు. అత్తా, మామ పని నిమిత్తం ఊరికి వెళ్లారు. రాత్రి 7 గంటల సమయంలో సిద్దేశ్వరి మామ ఇంటికి వచ్చి కోడలిని ఎంత పిలిచినా ఫలితం లేకపోవడంతో కిటికిలో నుంచి చూడగా కోడలు ఫ్యాన్‌కు ఉరివేసుకొని కనిపించింది. విషయాన్ని పోలీసులకు తెలపాగా ఇన్స్‌పెక్టర్ వెంకటరామిరెడ్డి ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

